ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 14.08.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఢిల్లీలోని ఎర్రకోట పై జాతీయ జెండాను ఎగురవేస్తారు.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో అమృత్ ఉద్యాన్ వేసవి వార్షికోత్సవాలను ప్రారంభిస్తారు.
3. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి ఈ నెల 18న ప్రత్యేక ప్రతినిధి స్థాయి చర్చల నిమిత్తం మన దేశాన్ని సందర్శిస్తారు.
4. తెలుగు రాష్ట్రాలతో పాటూ , జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కు రిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

---------------------

**INDEPENDENCE DAY**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ఢిల్లీలోని ఎర్రకోట పై జాతీయ జెండాను ఎగురవే స్తారు. అనంతరం జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. 2047 నాటికి ప్రభుత్వం వి కసిత్ భారత్ దార్శనికతను సాకారం చేసుకునే దిశగా దేశం అడుగులు వేస్తున్నందున "నయా భారత్" ఈ సంవత్సరం వేడుకల ఇతివృత్తం గా ఉంది. ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆపరేషన్ సిందూర్ విజయాన్ని జరుపుకుంటారు. ఆహ్వాన కార్డులలో ఆపరేషన్ సిందూర్ లోగోతో పాటు చీనాబ్ నదిపై వంతెన గుర్తు కూడా ఉంది. ఈ సంవత్సరం ఎర్రకోట వద్ద జరిగే వేడుకలను వీక్షించడానికి వివిధ రంగాల కు చెందిన

సుమారు ఐదు వేల మంది ప్రత్యేక అతిథులను ఆహ్వానించారు. వీరిలో 2025 ప్రత్యేక ఒలింపిక్స్‌లో భారత బృందం, అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లలో విజేతలు, ఖేలో ఇండియా పారా గేమ్స్‌లో బంగారు పతక విజేతలు ఉన్నారు. ప్రజలలో దేశభక్తిని ప్రోత్సహించడానికి ఆపరేషన్ సిందూర్ విజయాన్ని జరుపుకోవడానికి , స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సాయంత్రం మొదటిసారిగా దేశం అంతటా అనేక బ్యాండ్ ప్రదర్శనలు నిర్వహించబడతాయి. దేశవ్యాప్తంగా 140 కి పైగా ప్రముఖ ప్రదేశాలలో ఆర్మీ , నేవీ, ఎయిర్ ఫోర్స్, ఇండియన్ కోస్ట్ గార్డ్ , **NCC, CRPF, ITBP, CISF, SSB, BSF, IDS, RPF**, అస్సాం రైఫిల్స్ బ్యాండ్లు ఈ ప్రదర్శనలు నిర్వహిస్తాయి.

**NSD**

## PREZ- ADDRESS

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ ప్రసంగం సాయంత్రం 7 గంటల కు ఆకాశవాణి జాతీయ నెట్‌వర్క్ దూరదర్శన్ అన్ని ఛానెళ్లలో లో ప్రసారమవుతుంది. మొదట హిందీలో అనంతరం ఇంగ్లీష్ లో, ఆ తర్వాత ప్రాంతీయ భాషలలో ప్రసారం చేస్తాయి. ఆకాశవాణి ప్రాంతీయ భాషలలో రాష్ట్రపతి ప్రసంగాన్ని రాత్రి 9 గంటల 30 నిమిషాలకు ప్రసారం చేస్తుంది.

## PANCHAYAT LEADERS - INDEPENDENCE DAY

రేపు న్యూఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు 28 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల నుండి 210 మంది పంచాయతీ నాయకులు ప్రత్యేక అతిథులుగా హాజరవుతారు. ఈ ఏడాది ప్రత్యేక అతిథులలో గణనీయమైన సంఖ్యలో మహిళా పంచాయతీ నాయకులు ఉన్నారు. వీరంతా తమ గ్రామ పంచాయతీలలో మెరుగైన మౌలిక సదుపాయాలు , ప్రజా సేవలు అందించారు. హర్ ఘర్ జల్ యోజన , ప్రధాన మంత్రి ఆవాస్ యోజన – గ్రామీణ్ మిషన్‌ఇంద్రధనుష్ వంటి - ప్రధాన ప్రభుత్వ పథకాలను నిర్వహించడంలో ఈ ప్రత్యేక అతిథులు గణనీయమైన విజయాన్ని సాధించారని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ

తెలిపింది. ఈ ప్రత్యేక అతిథులకు అధికారిక సన్మాన కార్యక్రమం ఈరోజు న్యూఢిల్లీలో జరుగుతుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**REV. PARTITION HORRORS REMEMBERENCE DAY**

ఈరోజు దేశ విభజన స్మారక దినం పాటిస్తున్నారు. 1947లో భారత్-పాకిస్తాన్ విభజన సమయంలో బాధితుల సమస్యలను ఈరోజు గుర్తుచేస్తుంది. విభజన సమయంలో ప్రాణత్యాగం చేసిన వారందరికీ దేశం ఈరోజు నివాళులర్పిస్తుంది. మన చరిత్రలోని ఆ విషాదకరమైన రోజును, దేశం కోసం ప్రాణాలర్పించిన వారి ధైర్యాన్ని, కష్టనష్టాలను ఎదుర్కోగల సామర్థ్యాన్ని ఈరోజు గుర్తి చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. అటువంటి వారికి నివాళిగా 2021లో ప్రభుత్వం ప్రతి యేటా ఆగస్టు 14ను వారి త్యాగాలను స్మరించుకునే రోజుగా పాటించాలని నిర్ణయించింది.

**NSD**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**PREZ-AMRIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో అమృత్ ఉద్యాన్ వేసవి వార్షికోత్సవాలను ప్రారంభిస్తారు. ప్రజల కోసం శనివారం నుంచి సెప్టెంబర్ 14 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ ఉద్యాన్ తెరిచి ఉంటుంది. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 29న అథ్లెట్లు , క్రీడాకారులకు అమృత్ ఉద్యాన్ లోకి ప్రత్యేక ప్రవేశం కల్పిస్తారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల కు కూడా ప్రత్యేక ప్రవేశం ఉంటుంది. నిర్వహణ కోసం అన్ని సోమవారాల్లో ఈ ఉద్యాన్ మూసి ఉంటుంది.

**NSD**

**WANG YI INDIA VISIT**

చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి ఈ నెల 18న మన దేశాన్ని సందర్శిస్తారు. ప్రత్యేక ప్రతినిధి స్థాయి చర్చల్లో పాల్గొంటారు. ఈనెల 31 నుండి సెప్టెంబర్ 1 వరకు టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ SCO శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాకు వెళ్లే ముందు ఈ పర్యటన జరగనుంది. SCO శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి మో దీ పాల్గొనడాన్ని స్వాగతిస్తున్నట్లు చైనా ప్రకటించింది. 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత మోదీ చైనాలో పర్యటించడం ఇదే మొదటి సారి.

**NSD**

**JAISHANKAR - TOURISM**

ప్రపంచంలో అస్థిరత, అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో , ప్రపంచ సంక్షోభాలను ఎదుర్కోవడంలో ఆత్మనిర్భరత వైఖరి అవసరమని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఉద్ఘాటించారు. దేశ ఆత్మవిశ్వాసాన్ని పటిష్టం చేయడానికి, వికసిత్ భారత్‌కు పునాది వేయడానికి ఆత్మనిర్భరత కీలకమని డాక్టర్ జైశంకర్ అన్నారు.

**S/B – JAISHANKAR**

నిన్న ఢిల్లీలో జరిగిన టూరిజం ఫెయిత్ కాన్‌క్లేవ్‌లో మంత్రి మాట్లాడుతూ.... భారత్ ఒక నాగరికత గల దేశమనీ , కాల పరీక్షను తట్టుకుని తన సంస్కృతి , సంప్రదాయాలు, వారసత్వాన్ని పెంపొందించుకున్న సమాజమని మంత్రి పేర్కొన్నారు. దేశా నికి నిజమైన బలం తన ప్రజలు, వారి ఆత్మవిశ్వాసమేనని జయశంకర్ అన్నారు.

**NSD**

**REV. IMD-WEATHER**

జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, ఉభయ తెలుగు రాష్ట్రాలతో సహా ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రాబోయే ఐదు రోజుల్లో ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని , పంజాబ్, హర్యానా,

చండీగఢ్, ఉత్తరప్రదేశ్‌లో ఎల్లుండి వరకు ఇలాంటి పరిస్థితులే ఉంటాయని ఆ శాఖ పేర్కొంది. ఈ నెల 19 వరకు మధ్యప్రదేశ్ , విదర్భ, ఛత్తీస్‌గఢ్‌లో.... అలాగే రాబోయే రెండు రోజుల్లో బీహార్‌లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. ఈనెల 17 వరకు ఒడిశాలో భారీ వర్షాలు, రేపు, ఎల్లుండి పశ్చిమ మధ్యప్రదేశ్‌లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు , ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాలలో ఈ ఉదయం ఉరుములతో కూడిన జల్లులు కురిశాయి.

**NSD**

**REV TELANGANA RAIN- FLIGHTS**

హైదరాబాద్ తో సహా తెలంగాణలోని అనేక ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అనేక గ్రామాలు , కాలనీలు జలమయమయ్యాయి. వాగులు పొంగిపొర్లుతున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన రాకపోకలకు పాక్షికంగా అంతరాయం కలిగిందని ఆకాశవాణి విలేఖరి తెలియజేశారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించింది. భారీ వర్షాల నేపథ్యంలో, హైదరాబాద్ తో సహా అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో అధికారులు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు.

**NSD**

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

**79TH INDEPENDENCE DAY**

The Nation will celebrate the 79th Independence Day tomorrow with Prime

Minister Narendra Modi leading the celebrations from the iconic Red Fort in Delhi. The Prime Minister will unfurl the National Flag and address the nation from the ramparts of the iconic monument. As the nation is making giant strides towards realising the Government's vision of Viksit Bharat by 2047, the theme of this year's celebrations is Naya Bharat. The celebrations will serve as a platform to commemorate the continuing rise of a prosperous, secure and bold Naya Bharat and provide renewed power to surge further ahead on the path to progress. The success of Operation Sindoor will be celebrated during the Independence Day Celebrations this year. Invitation cards are carrying the Operation Sindoor logo, as well as the water mark of Chenab bridge. Around five thousand special guests from different walks of life have been invited to witness the celebrations at Red Fort this year. These include Indian contingent of Special Olympics 2025, Winners of international sports events and Gold Medalists of Khelo India Para Games.To promote patriotic fervor among citizens and to celebrate victory of Operation Sindoor, a number of band performances will be conducted pan-India for the first time in the evening of Independence Day celebrations. The performances will be conducted by the bands of Army, Navy, Air Force, Indian Coast Guard, NCC, CRPF, ITBP, CISF, SSB, BSF, IDS, RPF and Assam Rifles at over 140 prominent locations throughout the country.

**<><><>**

President Droupadi Murmu will address the nation today on the eve of the 79th Independence Day. The address will be broadcast from 7 in the evening on the entire national network of Akashvani and telecast over all channels of Doordarshan in Hindi followed by the English version. Broadcast of the address in Hindi and English on Doordarshan will be followed by broadcast in regional languages by regional channels of Doordarshan. Akashvani will broadcast regional language versions at 9:30 tonight on its respective regional networks.

**<><><>**

**WANG YI INDIA VISIT**

Chinese Foreign Minister Wang Yi will visit India on August 18 for talks under the Special Representative mechanism, reports indicated today. The visit is scheduled to take place shortly before Prime Minister Narendra Modi travels to China to attend the Shanghai Cooperation Organisation (SCO) Summit scheduled to take place at Tianjin from August 31-

September 1.On August 8, China stated that it welcomes PM Modi's participation in the SCO Summit.PM Modi is set to travel to China to attend the SCO Summit to be held in Tianjin from August 31-September 1. This will be his first visit to China since the Galwan clash in 2020, which severely strained bilateral ties.

**NEELAM :: AARTI MP-I 14.08.2025**
**REV TELANGANA RAIN- FLIGHTS with (V/C)**

Heavy rains continue to lash several parts of Telangana state including Hyderabad city. Normal life has been disrupted at many places with several villages and residential colonies stormed with rainwater. Several rivulets and streams are on spate. Our Correspondent reports that flight operations at the Rajiv Gandhi International Airport in Hyderabad partially disrupted due to inclement weather.

**V/C-M S LAKSHMI**

***Normal life has been hit due to incessant rains in Telangana for the past couple of days under the influence of the low pressure in the Bay of Bengal. Met officials issued warnings of heavy to very heavy rainfall at some parts of the state for 2 more days. Very heavy rainfall was recorded at many places across the state while Bhadradri Kothagudem district recorded the highest rainfall of 127 mm yesterday. Several streams, rivulets besides Musi River are on spate. Meanwhile, the state administration has been put on high alert. Senior officials have been asked to be available on the ground after cancelling their leaves. Schools in five districts have been closed for 2 days while they are working half day in other places. The IT sector in Hyderabad has been asked to work from home. People have been advised not to venture out, unless it is an emergency. Control rooms have been opened at all district headquarters and also at the state capital Hyderabad for people to approach for any help in emergencies. Meanwhile, Airport authorities cancelled eight flights and diverted 11 flights due to inclement weather yesterday. ---Lakshmi, Akashvani news, Hyderabad.***

**<><>M S LAKSHMI, HYDERABAD, MAIL, 0738 HRS**

**NEELAM DP-I 14.08.2025**
**REV. PARTITION HORRORS REMEMBERENCE DAY**

Today is Partition Horrors Remembrance Day. It commemorates the victims and sufferings of people during the Partition of India in 1947. This day the nation pays homage to all of those who sacrificed their lives and suffered unimaginable pain during the partition in 1947. In a social media post, Prime Minister Narendra Modi said that this day reminds the upheaval and pain endured by countless people during that tragic chapter of our history. He said that this day honours their grit, their ability to face unimaginable loss and still find the strength to start afresh. Mr Modi added that this day is also a reminder of our enduring responsibility to strengthen the bonds of harmony that hold our country together. In a fitting tribute to all those who lost their lives due to the partition of the nation and were displaced from their roots, In 2021, the Government had decided to observe 14th August every year as the day to commemorate their sacrifice.

**<><>AMAN/ADITYA/0853HRS**

**REV. IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast very heavy rainfall over Jammu and Kashmir, Himachal Pradesh, East Madhya Pradesh, Vidarbha region and coastal Andhra today. It said heavy rainfall is expected over Uttarakhand during the next five days. Similar conditions are likely to be experienced in isolated pockets of Punjab, Haryana, Chandigarh and Uttar Pradesh till Saturday. The weather agency has also predicted heavy rainfall over Madhya Pradesh, Vidarbha and Chhattisgarh till 19th of this month, and in Bihar during the next two days. IMD said that heavy rainfall is expected over Odisha till 17th with isolated very heavy rainfall over West Madhya Pradesh on Friday and Saturday.

**Meanwhile, Delhi and its adjoining areas witnessed heavy rainfall and thunderstorm this morning. the weathermen has said that the National Capital will witness light to moderate rainfall throughout the day.**